

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | బుధవారం | నవంబర్ 22,2023 | www.navatelangana.com

ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్



కందనూలు : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన 259 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్లో నిర్వహిస్తున్న ఈవీఎం ల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... బ్యాలెట్ యూనిట్ పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత రాండ్మైజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు.నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం ...
తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

- 81 వేల మంది చనిపోతే ప్రభుత్వం బాధ్యత వహించదా
- తెలంగాణ రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ దే
- తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎనమల రేవంత్ రెడ్డి



నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బ్రిటిష్ వలస పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన ఘనత ఉమ్మడి రాష్ట్రంలో వెనకబాటుకు గురికాబడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ప్రత్యేక రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబం తప్ప ఎవరికి విలాసమైన జీవితం లేదు. రైతు బీమా పేరుతో 81 వేల మందికి నగదు ఇచ్చామంటున్న కేసీఆర్ అంతమంది చనిపోవడానికి కారణం మీరు కాదా అని తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రాల్లో జరిగిన కాంగ్రెస్ విజయభేరి యాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటు కాకముందే సాగర్ జూరాల నెట్టెంపాడు కల్వకుర్తి వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించిన ఘన చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత నిర్మించిన ఏకైక ప్రాజెక్టు కాలేశ్వరం కుంగిపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏమి జరిగిందో పరిశీలించ కుండా ఇసుక వల్లనే కుంగిందనడం సిగ్గు చేటన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిన నిజా యితీ

పార దర్శక కలి గిన నాయకులు సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి నుండి గెలిచిన చరిత్ర ఉందన్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి తో పాటు అనేకమంది రాజకీయ నాయకులు పుట్టిన గడ్డ వనపర్తి అన్నారు. నల్లమల లో పుట్టి పార్లమెంటులోకి అడుగుపెట్టిన నేను ఇక్కడే చదువుకున్నానని గుర్తు చేశారు. విద్యార్థులు ఆర్టీసీ కార్మికులు విద్యుత్ ఉద్యోగులు రైతులు అనేక రంగాల వారు చేసిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్రము వచ్చి పదిహేను సంవత్సరాలు అయినా ఇప్పటికీ పాలమూరు రూపురేఖలు మారలేదన్నారు. నష్టం వచ్చిన తర్వాత 2018 లో జరిగిన ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి కల్మిషనులకు కక్కుర్తి పడి భూ కబ్జాలకు పాల్పడి వందలాది ఎకరాలు ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన శిష్యుడు నిరంజన్ రెడ్డి చేస్తున్న అక్రమాలకు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. తెలంగాణ ఇచ్చిన వారికి పది సంవత్సరాల అవకాశమిచ్చారు అనేక కష్టనష్టాలు కూర్చి తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి డీసీసీఅధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ,ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెఘా రెడ్డి ,మాజీ మంత్రి చిన్నారెడ్డి ,కర్ణాటక మంత్రి సురేందర్ మోహన్ పివి తదితరులు పాల్గొన్నారు.





హెూమ్ ఓటింగ్ పై ఓటర్ల ఆనందం



నవతెలంగాణ - వనపర్తి

ఇంటి దగ్గరే ఓటేయడం సంతోషకరమని హెూమ్ ఓటింగ్ లో పాల్గొన్న ఓటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో 80 సంవత్సరాల వయస్సు పై బడిన వారు, డి వ్యాం గు లకు మంగళవారం ఉదయం నుండి హెూమ్ ఓటింగ్ ప్రారంభమైంది. జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి మండలంలోని చిమనగుంట పల్లి, చిట్యాల గ్రామంలో జరుగుచున్న హెూమ్ ఓటింగ్ ను పరిశీలించారు. చిట్యాల గ్రామానికి చెందిన వి. రేణుక తండ్రి ఆంజనేయులు దివ్యాంగురాలు. తన ఓటు హక్కును తన ఇంటివద్దనే వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. చిట్యాల గ్రామంలో 12 మంది హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. చిన్నాబాయి భర్త నారాయణ 92 సంవత్సరాల వయసు కలిగిన ఓటరు సైతం తన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. తాను నడవకేననీ ఇక నా ఓటు వేయలేనని బాధ పడ్డాను కానీ ఇంటివద్దకే వచ్చి ఓటు వేయించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ వర్ధంతి



నవతెలంగాణ తాడూర్

ప్రముఖ శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ వర్ధంతిని పురస్కరించుకొని క్లాస్మేట్ క్లబ్ తాడూరు ఆధ్వర్యంలో యుపిఎస్ అంతారం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి ఉపా ధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుమతుల ప్రదాత అయినటువంటి క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధి సూర్య కిషోర్ క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ కు సభ్యులకు ప్రధానోపాధ్యాయులు శేషగిరి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మహబూబ్ నగర్ కు సీఎం రాక

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గ ఓటర్లు ధర్మం వైపు ఉంటారో ఆ ధర్మం వైపు ఉంటారో తేల్చుకునే సమయం వచ్చిందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ బుధ వారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు మహబూబ్నగర్ పట్టణంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. అధికారంలోకి రాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండేది ఇప్పుడు ఎంత అద్భుతంగా మార్చామో ఒకసారి ఆలోచించాలని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ఉచిత 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతు బంధు, రైతు బీమా ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ వారిని నిలదీయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.వారు అధికారంలో ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు చేయక రైతును కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని అన్నారు.ఇప్పుడు అకౌంట్లల్లో వేయాల్సిన రైతు బంధు సాయం ఇవ్వవద్దని, మిగతా సంక్షేమ పథకాలు ఆపేయాలని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎన్నికల తర్వాత అన్ని పథకాలు తిరిగి ప్రారంభమవుతాయని అన్నారు. అనారోగ్యం బారిన పడిన సందర్భంలో వేలాది మందికి చికిత్స అందించి ప్రాణాలు కాపాడా మన్నారు. ప్రజలకు సేవ చేయడమే కాకుండా అండగా నిలబడిన తనకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఘన విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధా శ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ అనిత, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు యాదయ్య, ఎంపిటిసి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | నవంబర్ 22,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిక



రాజాపూర్ : మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామనికి చెందిన పలువురు యువకులు, మహిళలు 15 మంది నేడు యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి వారం దరికీ గులాబీ కండు వా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు మూడు గంటల కరెంటు మాకొద్దు అని చెప్పి, ఎమ్మెల్యే డా"సి. లక్ష్మారెడ్డి హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చింద న్నారు. ఇవాళ తాగునీటికి ఇబ్బందులు లేవని, రైతులు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు.

బీఆర్ఎస్ వైఫల్యాలపై చార్జ్‌షీట్ విడుదల : యెన్నం



మహబూబ్ నగర్ : బీఆర్ఎస్ వైఫల్యాలపై ఏఐఎస్ఎఫ్ రూపొందించిన ఛార్జ్ షీట్ ను మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో అగ్ర భాగాన నిలిచి పోరాడింది విద్యార్థులు, యువకులే, ప్రత్యేక రాష్టం కావాలని ఎందరో ఆత్మబలిదానాలు చేసుకొంది విద్యార్థి, యువకులే, లాఠీ దెబ్బలు కానీ, కేసులు కానీ, జైలు జీవితం కానీ, అనుభవించింది విద్యార్థులే, మరి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుయ్యాక తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, నిరుద్యోగులను పట్టించుకోకుండా, 2014,2018 ఎన్నికలలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఈ సారీ బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని నిరుద్యోగులు ఏకమై బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని యువతకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా జాబ్ క్యాలెండర్‌ను ఇస్తుందని, నిరుద్యోగుల కష్టాలు తీరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు .రాముడు గారు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు , జిల్లా అధ్యక్షుడు, లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు.. డబుల్‌బెడ్రూం మరిచారు..



బాలానగర్ : అర్హులైన వారికి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు ఇంకా కొన్ని గ్రామాలలో అసంపూర్తిగా ఉండ టంతో ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో భాగంగా డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మర్చిపోయారు. కొన్ని గ్రామాలలో డబల్ బెడ్ రూములు పూర్తియిన వారికి పట్టా సర్టిఫికెట్లు అంద జేసిన డబల్ బెడ్ రూమ్‌లో అసంపూర్తిగా ఉండటంతో లబ్ధిదారులు ఇంకా డబల్ బెడ్ రూమ్‌లకు చేరుకోకపోవడంతో ఆందోళన చెందుతున్నారు పట్టాలు ఇచ్చారు. ఇల్లు ఎక్కడ అని ప్రశ్నించారు. బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూములు నిర్మించారు సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేసినప్పటికీ వారి కేటాయించిన రూములు ఎందుకు ఈ సర్టిఫికెట్లని గౌతాపూర్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గతంలో లబ్ధిదారులకు స్థానిక రచ్చకట్ట వద్ద పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. కానీ ఇప్పటివరకు డబల్ బెడ్ రూములు కేటాయించకపోవడంతో మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా మారింది. రంగారెడ్డి కూడా గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లో నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. జొక్కంపేట గ్రామంలో డబల్ బెడ్ రూమ్లు పూర్తయినప్పటికీ ప్రారంభోత్సవం నోచుకోకపోవడంతో లబ్ధిదారులు తమకు ఎప్పుడు అప్పగిస్తారని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాప్రతినిధులు డబల్ బెడ్ రూమ్‌ల సంగతి మరిచారు.

లుంబిని చిరంజీవుల ఔధార్యం



మహబూబ్ నగర్ : అంధుల ,అనాధల ,అభాగ్యుల పునరావాస శిక్షణ సేవా సంస్థ(ఇట్రాడ్) సంస్థ మంగళవారం లుంబిని హైస్కూల్లో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో లుంబిని చిరంజీవులు పై సంస్థ సహాయార్థం సేకరించిన రూపాయలు 29,442 (ఇరువది తొమ్మిదివేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు) ఈరోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద మొత్తాన్ని సమీకరించిన లుంబినీ చిరంజీవులను లుంబిని డైరెక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్, కరస్పాండెంట్ శ్రీమతి సంయుక్తారాయ్ మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేతా సింగ్ గారు అభినందించారు .

ఆత్మరక్షణ కోసం కరాటే : జీహెచ్ఎం

మహబూబ్ నగర్ : అత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ జీహెచ్ఎం జగదీశ్వరాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శిక్షణ కార్యక్రమంలో జీహెచ్ఎం జగదీశ్వర చారి మాట్లా డుతూ పూర్వం రాజులకాలం నుంచే మార్షల్ ఆర్ట్స్ ఉండేదన్నారు. మార్షల్ ఆర్ట్స్ అనేది అతి పురాతనమైనదని అన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే వారు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపుతోపాటు మానసికంగా ఎదగవచ్చన్నారు. ఇలాంటి కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఎస్ఎస్. ఖాద్రీ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని మున్ననూర్, వాడియాల, తమడ కుంట తండా, వేముల, మసిగుండ్లపల్లి, ఇదిలాబాయి తండా, చౌటకొండ తండా, మంగలిగడ్డ తండా, సింగం దొడ్డి దోనూరు, వస్పుల, వల్లపు రావు పల్లి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు చూసి ప్రభుత్వానికి వణుకు పుడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500, గ్యాస్ సిలిండరు రూ.500కే , ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ,వృద్ధులకు వితంతులకు రూ.4000పింఛన్, రైతు భరోసా పథకం ద్వారా రెండు లక్షల రూపాయల రుణమాఫీ , ప్రతి సంవత్సరం రైతులకు, కౌలు రైతులకు రూ. 15000, వ్యవసాయ కూలీలకు రూ.12000 వరి పంటలకు రూ.500 బోనస్, ధ్రువ జ్యోతి పథకంలో రూ.200 యూనిట్లు ఉచితం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రూ. 5 లక్షలు , 250 గజాలు ఇంటి స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షలు విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ హై స్కూల్ పది లక్షల ఆరోగ్య శ్రీ బీమా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందనానరు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. గ్రామగ్రామాన డప్పు వాయిద్యాలతో, మహిళలు బతుకమ్మలతో, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, రాజారెడ్డి, నరసింహ, సర్పంచులు భాస్కర్ నాయక్, మున్ననూరు జంగయ్య, వేముల జంగయ్య, నాయకులు మల్లికార్జున రెడ్డి వెంకటేష్ గౌడ్ , విజయ్ కుమార్, అశోక్,, మల్లయ్య, బీరయ్య, భాస్కర్ రెడ్డి ,చెన్నయ్య శ్రీశైలం, జాంగిరు, మల్లేష్, లాలు శ్రీశైలం, బసవరాజు, మంగలి రమేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో మంగళవారం మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రత్యేక స్పెషల్ టీం గ్రామాన్ని సందర్శించి అక్రమ మద్యం పట్టుకున్నట్లు గ్రామ స్తులు తెలిపారు. మొదటగా పరిశీలన అధికారులు గ్రామంలో ఎక్కడ మందు అమ్ముతున్నారని తెలుసుకొని సమీపంలో జీపు ఆపి మద్యం ప్రియులుగా వెళ్లి మద్యం అడుగగా తెచ్చి ఇచ్చిన వెంబడి పట్టుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈవిషయం పై ఎక్సైజ్ ఏసై వివరణ కోరగా వచ్చినట్లు మాట వాస్త వమేనని పూర్తి వివరాలు సేకరి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల్ల, పుల్గర్ చర్ల, గోపాల్ దీన్నే, సంగి నేనిపల్లి, పలు గ్రామాలలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు ఇంకేంటి ప్రచార కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతు బంధు అధ్య క్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాలలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెంటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ రవీందర్ రెడ్డి, వైయస్ వెంకటయ్య, కావలి మహేష్, అఖిల్, రమేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, నరసింహ, వెంకటేష్, మీసాల మోహన్, చిన్నపాగ మౌలాలీ, రాంబాబు నాయుడు, కుమ్మరి వెంకట స్వామి, సుధాకర్ రెడ్డి, బీ. వెంకట స్వామి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గౌరవ జూనియర్ జడ్జి మహబూబ్‌నగర్ గారి న్యాయస్థానం,మహబూబ్‌నగర్ నందు

ఓ.యస్ నంబరు;68/2014

జెట్టి రాము

.... వాది

మరియు

ఖాజా మియా మరియు ఇతరులు

.....ప్రతివాదులు

1.యం.డి.సలాం,తండ్రి;కీ.శే. మొహమ్మద్ ఆజాం, వయస్సు;24 సంవత్సరములు
2.యం.డి.బషీర్,తండ్రి;కీ.శే.మొహమ్మద్ ఆజాం, వయస్సు;22 సంవత్సరములు
3.శ్రీమతి ఫరీదా బేగం,తండ్రి;కీ.శే.మొహమ్మద్ ఆజాం,వయస్సు;20 సంవత్సరములు
4.యం.డి జహంగీర్,తండ్రి కీ.శే. పాషా మియా, వయస్సు;24 సంవత్సరములు
5.శ్రీమతి సనాబేగం,తండ్రి.కీ.శే.పాషామియా,వయస్సు;21 సంవత్సరములు,

అందరి నివాసం కేశవరావు పల్లె,కొల్లూర్ గ్రామ పంచాయత్,నవాబుపేట మండలం,మహబూబ్‌నగర్ జిల్లా గార్లకు

పైన తెలిపిన వాది జెట్టి రాముగారు తన వ్యవసాయ భూముల విషయం ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుతూ తమరి పై వేసిన కేసు తేది 05-12-2023 నాటికి తమరి హజరు నిమిత్తమై గౌరవ న్యాయస్థానం నందు వాయిదా కలదు. కావున తమరు పైన పేర్కొన్న న్యాయస్థానం నందు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు.లేని యెడల చట్ట ప్రకారం కేసు ముందుకు కొనసాగిస్తారు.

"గౌరవ న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ప్రచురించడం జరిగింది"

చికినె రాజేందర్ కుమార్
న్యాయవాది
"గోరా ఛాంబర్ ఆఫ్ లా"
2-8-36,మార్కెట్ రోడ్
మహబూబ్‌నగర్ -మొబైల్;9396311345

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల,నారాయణపేట
బుధవారం నవంబర్ 22,2023 www.navatelangana.com

అనేక సంక్షేమ పథకాలు అమలు

- మక్తల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన గౌడసోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అనంతరం గౌడ కులస్తులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ బీఆర్ఎస్‌కి మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి ఆంజనేయ గౌడ్, ఊట్కూర్ మండల జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్, వివిధ గ్రామాల గౌడ సోదరులు జగదీష్ గౌడ్ ,ఆంజనేయ గౌడ్ , నాగేష్ గౌడ్, డాక్టర్ రఘు గౌడు , రవి గౌడ్ వివిధ గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

కారు మనదే.. సర్కారు మనదే : జెడ్పీటీసీ



గట్టు : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బల్గేర గ్రామంలో జెడ్పీటీసీ బస్సు శ్యామల పర్యటించి బీఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఇన్నీ రోజులు చేసిన మంచి పనులను చూసి మూడోసారి అధికారం ఇస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎంపీటీసీ రూపవతి కిష్టప్పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని, ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, సామేల్, నూరుభాష, వార్డ్ మెంబర్ రాజు, బుగ్గయ్య బాసు,బొజ్జయ్య నాయుడు, బాసుగోపాల్, దొర్నాల వీరేష్,రాజగోపాల్, నాయుడు డ్రా, రాజు నాయక్, కార్యకర్తలు యూత్ సభ్యులు హరి, వాటర్ రెబల్, బాణ బసప్ప, కంత తిమ్మప్ప, మొగిలి రామాంజనేయులు, వాటర్ నర్సింలు, బాహుబలి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యం

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్ రెడ్డి



ఊట్కూర్ : ఎన్నికలతో పనిలేదని నిరంతరం పేద ప్రజల సేవే తన లక్ష్యం అని మక్తల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పులి మామిడిలో ఎన్నికల ప్రచారంనిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు వీజేఆర్ ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. పదవి ఉంటే ఎక్కువగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మీరంతా ఒక్క సారి వర్కటం జగన్నాథ్ రెడ్డి కి అవకాశం కల్పిస్తే గ్రామాలన్నింటినీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని అన్నారు.

ఇంటింటి ప్రచారం

ధరూరు : మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ పోరాటానికి సామాన్య ప్రజలు పూర్తి మద్దతు ప్రకటించారు. స్వచ్ఛంద ప్రజలు చెమటోడ్చి సంపాదించిన డబ్బును రంజితన్నకు విరాళంగా ఇస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా వేల జనం కదిలి రావడం గద్వాలలో చర్చనీయాంశంగా మారింది. చరిత్రను మార్చేది మార్పు సాధ్యం చేసేది కేవలం గొంగళ్ల రంజిత్ కుమార్‌తోనే అని ఇండిపెండెంట్ అభ్యర్థి రంజిత్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ధరూర్ : ధరూర్, గద్వాల పట్టణంలోని 24వ వార్డ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత బుధవారం గడపగడపకు ప్రచారంను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలతో కలిసి గుమ్మడి కాయ, కర్పూరం తో దిష్టి తీసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత పాలకుల పుణ్యమా అని పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలకు వచ్చిన సంక్షేమం అంత వారి బంగ్లాలకు తరలించుకొని, ప్రజలకు సున్నం పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్‌బాబు, నల్లారెడ్డి, యూసుఫ్, ఇషాక్, అత్తీయ, అన్వర్, మోహన్ యాదవ్, గోపాల్, ప్రభాకర్, బ్యాంకు కుర్వ నాగరాజు, కరాటే సత్యం, కౌసర్ బేగ్, నారాయణ,సతీష్, వెంకటేష్, బోయ శ్రీనివాసులు, వీరేష్, రాకేష్, హన్మంతు, రాఘు, రవి, రాములు, మహిమూద్, గరడి వెంకటేష్, రాహుల, ఖలీల్, మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహ,గంజిపేట్ తిమ్మన్న, జహంగీర్, తిమోతి, గోపాల్ వర్మ,రాంపురం రాఘు, అన్వర్, గంజిపేట్ రాము, దినేష్, గోపాల్, కొత్త గణేష్, జమ్మిచేడు ఆనంద్, మధిన్, మోహన్ యాదవ్, జమల్, కౌసర్ బేగ్, మనోజ్, గంజి రాము, ఈశ్వర్, ఇలియాస్, కిఫాయత్, మోహిన్, సమీ, షాష తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్

అయిజ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ అన్నారు. అయిజ మండలం సంకాపురం, ఈడుగోనిపల్లి , ఉత్తనూరు , భూంపురం , ముగోనిపల్లె గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లతో ప్రచారాన్ని ప్రారంభించారు. కేసీఆర్ కుటుంబ పాలన దొరల, పెత్తందారుల దౌర్జన్యాలు అక్రమాలను పారద్రోలాలంటే అలంపూర్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు. ప్రతి గడపను తట్టుతూ కాంగ్రెస్ విజయానికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు మేడికొండ లక్ష్మీ కాంత్ రావు, ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- రాష్ట్రప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి

గట్టు : ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టదొడ్డి, తప్పెట్ల, మోర్సు గ్రామ యూత్ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, రవన్న అనుచరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించండి

- మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి



నారాయణపేట టౌన్ : అవినీతి, అహంకార బీఆర్ఎస్, మతోన్మాద పాసిస్టు బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని కోరుతూ జాగో (మేలుకో) తెలంగాణ బస్ యాత్ర నారా యణ పేట జిల్లా కేంద్రంలో చిట్టెం నర్సిరెడ్డి చౌర స్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి హాజరై మాట్లా డారు. హైకోర్టు మాజీ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, వినాయక రెడ్డి ,పద్మజాశ, సీజీవ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయ కులు హన్మేష్, ఎం.కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ ప్రజలు ప్రజా స్వామిక వాదులు తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెలంగాణ నీళ్ళు, నిధులు పేరుతో ఓట్లు దండు కొని ఈ ప్రభుత్వాలు కులం, మతం పేరుతో ప్రజలను విడదీస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని అన్నారు. ఓటర్లు ఈసారి ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా జాగో బస్సు యాత్ర నారాయణపేట జిల్లా కేంద్రంలో కొనసా గింది. ఈ బస్సు యాత్రకు సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీనాయకులు, పార్టీ జిల్లా నాయకులు, యాం గిరి, కాశీనాథ్, కిరణ్, విజయలక్ష్మి, కాలేశ్వర్, రాము,డివిజన్ మండల కార్యదర్శి నరసింహ, టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ, డివిజన్ నాయ కులు ప్రశాంత్, కొండ నరసింహులు, హాజీ, నారాయణ, చెన్నారెడ్డి, సాయి బాలకృష్ణ, రాములు, అంజి, ఏ నరసింహ, సౌజన్య, సునీత, సరళ, లక్ష్మి సలీం, సాదిక్, మంజూర్, సాయిలు, బాలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

గట్టు : కానిస్టేబుల్ ఉద్యోగంకి ఎంపికైన కౌటి వీరేషను మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మాణిక్యమ్మ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు ఇలా ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆర్ఎస్ సీనియర్ నాయకులు తిమ్మప్ప వార్డ్ మెంబర్ కరతిమ్మన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి సర్పంచ్ చిన్న సురయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు ఆయన అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపు కోసం తామంత కృషి చేయడం జరుగుతుందని తెలి పారు.ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి,ఎల్కోటి నారా యణరెడ్డి, పెద్ద సూరయ్య గౌడ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని మిట్టదొడ్డి బీఆర్ఎస్ నాయకులు 70 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు కృష్ణమూర్తి, అంబేద్కర్, రాజు,ఇషాక్,మహేష్,వీరేష్, యాదగిరి, మాచర్ల లక్ష్మణ, కుమారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ : లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ - మిడ్జిల్

ఇందిరమ్మ రాజ్యంలో కరెంటు లేక నీళ్లు లేక ప్రజలు గోసపడుతుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటి ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని ప్రతిపక్షాల నాయకుల మాటలు నమ్మి మోసపోతే ప్రజలు గోసపడతారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా, మంగళవారం మండలంలోని దిల్లెర్, అయ్యవారిపల్లి, వేల్గొమ్ముల, కొత్తూర్, మల్లాపూర్, బోయిన్పల్లి, రాణి పేట లింబే తండా, చేదుగుట్ట తండా, గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ గ్రామాన డప్పు వాయిద్యాలతో, ఘనంగా స్వాగతం పలికారు ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, వృద్ధులకు వితంతువులకు 4000 పెంచేసే అందిస్తుందని తెలిపారు వికలాంగులకు వితంతువులకు రైతులకు 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని అన్ని వర్గాల రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. రైతులకు రైతుబంధు ద్వారా 16 వేల రూపాయలు ఇస్తామని, 400కే గ్యాస్ సిలిండర్ , తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, మండల అధ్యక్షులు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి శశిరేఖ బాలు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీనివాసులు గుప్తా, నర్సింహ సంఘం మండల అధ్యక్షులు, జంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా ఓటు అడిగే హక్కు నాకే ఉంది

- కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ - చిన్నంబావి

కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశాను నాకు ఓటు అడిగే హక్కు తనకే ఉందని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు ఉమ్మడి మండల పరిధిలోని బెక్కెం, కాలూరు, వెంకటం పల్లి, అయ్యవారిపల్లి, చిన్నమారూరు, వెల్లటూరు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ద్విచక్ర వాహనాలతో పాటు కర్రలతో ఘనంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో 19 ఏళ్లలో లేని అభివృద్ధి ఐదు సంవత్సరాలలో చేయడం జరిగిందని అన్నారు ఆయా గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు అంతర్గతరోడ్లు బీటీ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలు, బో ఏళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు సాగు నీరు గతంలో పాలకులు కొల్లాపూర్ లో 19 సంవత్సరాల పాలనలో దౌర్జన్యాల పాలన అరాచక పాలన అవినీతి పాలన నియంత ఆలోచనలతో కొల్లాపూర్ నియోజక వర్గాన్ని తుంగలో తొక్కి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు కాలం చెల్లిన జీవో లతో కాలం గడిపారని అన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్ ను మంజూరు చేస్తే కొంతమంది స్వార్థ నాయకులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై పనులు చేయకుండా అడ్డు తగులుతూ దీంతో పనులు మధ్యలో నిలిపివేయడం జరిగిందని గుర్తు చేశారు తాను చేసిన అభివృద్ధి తండాలో, గ్రామాలలో ప్రజలు చూస్తున్నారని ఇది జీర్ణించుకోలేని మాజీ మంత్రి అధికార దాహంతో 5 సంవత్సరాలు అధికారం లేకపోయేసరికి విచక్షణ కోల్పోయి మాట్లాడడం దుర్మార్గమన్నారు అధికార దాహం కోసం పాకులాడుతున్నారని అన్నారు. కానీ నేడు కొత్త నాయకులు ఎన్నికల ముందు వచ్చి హడావిడి చేస్తున్నారని, ఎప్పుడు ఆపద సమయంలో పట్టించుకోని వారు వచ్చి మాయ మాటలు చెప్తున్నారని వారి మాటలు నమ్మొద్దని ఓటు అడుగుతున్నారని వెంబడి మళ్లీ వారు వెళ్లిపోతారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు బి ఆర్ఎస్ పార్టీతోనే మన ప్రాంత అభివృద్ధి సాధ్యమని అన్నారు గత పాలకుల అక్రమాలు సంపాదించుకున్న డబ్బుతో విర్రవీగుతున్నారని , కొంతమంది తాబేదారులతో ఇతర పార్టీల నుండి నాయకులను కొనుగోలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు మళ్లీ నాకు మరొక్కసారి కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు పూర్తిగా ఉండి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తిరిగి తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ , నియోజకవర్గ నాయకులు, అభిలాష్ రావు, దారాసింగ్ చిన్నంబావి మండల జెడ్పిటిసి కేస్ రెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, ఎంపీపీ సోమేశ్వరమ్మ మండల రైతు బంధు అధ్యక్షులు మధు, పెద్దమారు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఇంద్రసేనారెడ్డి కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, నాయకులు నరసింహా శ్రీధర్ రెడ్డి , రాముస్ గౌడ్ ,వెంకటరెడ్డి, పాల్గొన్నారు

అలంపూర్ ప్రజా గర్జన సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ - అయిజ

అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రజా గర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు ఆ పార్టీ నేతలు కోరారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ విజయశాంతి, బుధవారం అయిజ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ గ్రౌండ్ లో ప్రజా గర్జన సభ కు రావడం జరుగుతుందని ఒక ప్రకటనలో వారు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు రైతులు ప్రజలు నిరుద్యోగులు జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

కాంగ్రెస్ గ్యారంటీలకు గ్యారంటీ లేదు

- తెలంగాణ కోసం తొలి జెండా ఎగరేశా
- పెబ్బేరు మండలంలో మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ- పెబ్బేరు

తొమ్మిదేళ్ల అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్, రామాపూర్, రామమ్మపేట, వైశాఖపూర్, తోమలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేండ్లకు ముందున్న తెలంగాణను 9 ఏళ్ల టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉన్న తెలంగాణలో చూసి ఆలోచించి ఓటు వేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదని అలాంటిది ప్రజలకు వారు ఆరు గ్యారెంటీలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఏం అభివృద్ధి చేశారని మళ్లీ ఒకసారి అవకాశం ఇవ్వండి అని అడగడం సిగ్గు చేటన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లాలో గులాబీ జెండా మొదలుపెట్టిందే రంగాపురం నుండి ఇక్కడి నుండి విస్తరించి రాష్ట్రం మొత్తం గులాబీ జెండా ఎగిరింది అన్నారు. కట్టిన రైసుమిల్లును అమ్మి, మంచి న్యాయవాదిగా ఉండి హైకోర్టు జడ్జి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ కోసం జెండా పట్టి ఉద్యమం చేశాను అన్నారు. 2014 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా సిఎం కేసీఆర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా అవకాశం ఇచ్చారు అని ఓడిపోయినా కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో మంచి పనులు చేయడంతో వనపర్తి చరిత్ర లోనే భారీ మెజారిటీ ని వనపర్తి ప్రజలు అందిస్తే .. ముఖ్యమంత్రి నన్ను వ్యవసాయ శాఖ మంత్రిని చేశారని గుర్తు చేశారు. భారతదేశంలో తలసరి ఆదాయం లో తెలంగాణ మెదటి స్థానంలో ఉందన్నారు. మంత్రి వెంట జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్ జెడ్పిటిసి పద్మ వెంకటేష్, సింగిల్ విండో అధ్యక్షులు జి కోదండరామిరెడ్డి, వైస్ ఎంపిపి కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచులు గట్టయ్య, బసవరాజు, ఆశన్న, అరుణ మధు, ఎంపీటీసీ లావణ్య మొగులయ్య నాయకులు జి బుచ్చారెడ్డి కృష్ణారెడ్డి సందీప్ రెడ్డి వడ్డే ఈశ్వర్ సత్య రెడ్డి శ్యామల మన్యం పాల్గొన్నారు.

నిత్యశోధకుడే విద్యాసాధకుడు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





వనపర్తి : నిత్య శోధకులకే విద్య సాధకుడిగా ఎదిగే అవకాశం ఉందనిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పూర్వపు విద్యార్థుల టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగవరం లోని సితార గ్రాండ్ హెూటల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేపటి మన ప్రాంతపు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి చెప్పారు. అన్ని వనరులు ఉండి కూడా 10 ఏండ్ల కింద వరకు చాలా కష్టాలు ఎదుర్కొన్న సందర్భాలను చూశామన్నారు. దుఃఖం, వేదన మీద వచ్చిన పాటలు మనసు బాధను గుర్తిస్తాయన్నారు. వనపర్తికి ఎన్నో విద్య సంస్థలనుతసుకొచ్చినట్లు మంత్రి గుర్తు చేశారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

ఖిల్లా ఘనపురం నుండి మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ యువకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సాలు దొర- సెలవు రెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలో నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టెం పర్ణిక రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆడపడుచుని గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి గత ప్రభుత్వము ప్రజలను మోసం చేసిందని సాలు దొర సెలవు రెడ్డి అని అన్నారు. విద్యావంతులు నిరుద్యోగులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను ప్రవేశపెడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 2 లక్షల రూపాయలకు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయల పెన్షన్ అందిస్తామని అన్నారు. నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ప్రజలు పర్ణిక రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై తండావాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అనేది ఏ విధంగా ఉంటుందో చేసి చూపిస్తానని ఫర్ణిక రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి మా రక్తంలోనే ఉందని ప్రజలలో మమేకమై ఉంటామని మీలో ఒకరినై ఉంటాను అని ఎల్లవేళలా మీ యొక్క అభివృద్ధి కోసం శ్రమిస్తానని బ్యాలెట్ నంబర్ 1 పై హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మొదటి నంబర్ పై గెలుపు ఉందని మనకు మొదటి అంకెపై హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని చిట్టెం పర్ణిక రెడ్డి ప్రజలని కోరారు. ఈనెల 30వ తేదీన ఓటు వేసి రాయచూరు దొరని సాగనంపుదామని అన్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి : సీడీపీఓ

నవతెలంగాణ - ఊరుకొండ

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని.. సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ వెంకటమ్మ అన్నారు. మంగళవారం ఊరుకొండ కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన ఆడపిల్లలను రక్షిద్దాం.. ఆడపిల్లలను చదవనిద్దాం కార్యక్రమం పై విద్యార్థినిలకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లలు బాల్య వివాహాలపై, లింగ వివక్షలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. భ్రూన హత్యలు, లైంగిక వేధింపులపై తీసుకునే చర్యల గూర్చి వివరించారు. ఆడపిల్లలు అన్నింట్లో సమానమేనని.. కిషోర బాలికలకు పౌష్టికాహారం, ఆడపిల్లలకు విద్య ఆవశ్యకత గురించి వివరించారు. పాఠశాల విద్యార్థినిలకు ఆడపిల్లల విద్య మరియు బాధ్యత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ వెంకటమ్మ, సూపర్ వైజర్లు పద్మ, అరుణ, సిబ్బంది రేణుక, మధు, మల్లీశ్వరి, కేజీబీవీ సిబ్బంది, పాల్గొన్నారు.



మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి

- అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఆరు పథకాలను అమలు చేస్తాం
- పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి





నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్రంలో కేంద్రంలో మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించింది చాలని తెలంగాణ వస్తే మద్దతు ధర వస్తుందన్న ఆశతో ఉన్న రైతులకు అడి అశ ఎదురైందనిరైతులు పండించిన పంటకు మద్దతు ధర వస్తదనుకున్న రైతులు నిరాశలో ఉన్నారని తెలంగాణ వస్తే మా బ్రతుకులు మారుతాయని భావించిన రైతులు తెలంగాణ ను గెలిపిస్తే రైతులకు ఏమి చేసింది లేదని ఇక మీ పది సంవత్సరాల పాలన చాలని రాష్ట్రంలో కేంద్రంలో మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సోనియా గాంధీ ప్రవేశపెట్టినటువంటి ఆరు పథకాలను అమలు చేస్తామన్నారు. నా విద్యాభ్యాసం వనపర్తి లోనే జరిగిందని మొట్టమొదటిసారి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడినప్పుడు గోడలపై రాయడం జరిగిందని మార్పు మన నుంచే జరగాలని ఈ ప్రాంత బిడ్డలైన నేను ఈ ప్రాంతపైన నాకు అవగాహన లేదా మార్పు అనేది కాంగ్రెస్ పార్టీ నుంచి ఇక్కడుండే సందేశాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. మన ప్రాంతాన్ని గత పాలకులు అభివృద్ధి చేయలేదని అందుకే వలసలు పోతున్నారని యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని మనం ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవచ్చని ఇప్పుడు మనకు మంచి అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కెసిఆర్ ఇందిరమ్మ రాజ్యం అవసరమా అని అంటున్నారని మన రాష్ట్రాలలో శ్రీశైలం డ్యాం ,నాగార్జునసాగర్ డ్యాం, జూరాల డ్యామ్ కాంగ్రెస్ పార్టీ హయంలోనే నిర్మించింది అన్న విషయం వారికి తెలియదా అని ప్రశ్నించారు. మన ప్రాంతాలలో మిషన్ కాంపౌండ్ లో ఉన్నటువంటి ఎంబి స్కూలు బాలుర కాలేజీ స్కూల్స్ కాంగ్రెస్ హయాంలోనే చేసింది అన్న విషయం వారికి గుర్తుకు లేదా చంద్రశేఖర్ రెడ్డి ఊరిలో రోడ్లు కాలేజీలు కాంగ్రెస్ ఆయంలోనే చేసింది అన్న విషయం వారికి గుర్తుకు లేదా కాంగ్రెస్ పార్టీ స్వతంత్రాన్ని తెచ్చిందని ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం తేనట్లయితే ఈనాడు హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ దగ్గర బిర్లా మందిర్ టెంపుల్ దగ్గర బిక్షం అడుక్కునే పరిస్థితి కేసీఆర్ కేటీఆర్ దని ఆయన అన్నారు. తెలంగాణను తెచ్చామంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పది సంవత్సరాల పాలన చాలని తెలంగాణని ఇచ్చిన సోనియా గాంధీ పార్టీకి అవకాశం ఇవ్వండి అని ఒకవేళ ఈసారి మనం అవకాశం ఇస్తే మన కిడ్నీలు అమ్మేస్తారని ఆయన అన్నారు. గత నాయకులు అవినీతి రైతంగా పాలనను కొనసాగించారని రావుల చంద్రశేఖర్ రెడ్డి అవినీతి రవితా పాలనను చేశారని నేడు ఆయన ఆ పార్టీలో చేరి ఆయన పేరు ప్రతిష్టలను చెడగొట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సుధాకర్ మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్ చీర చందర్ ఉన్నారు.

పోలింగ్ సక్రమంగా జరిగేలా చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





నవతెలంగాణ
జోగులాంబ గద్వాల / కందనూలు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, గద్వాల కలెక్టర్ క్రాంతి ,అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతా రామారావు లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివ రాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించా లని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార ఈ వీడియో సమావేశంల .వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, అచ్చం పేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రామ్ రెడ్డి, నోడల్ అధికారులు పత్యా నాయక్, ఉష, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ రఘు, ఏటీఎం, గద్వాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,అపూర్వ చౌహాన్,రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ , ఎన్నికల అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలల్లో పేదలకు తగిన న్యాయం



బిజినేపల్లి : మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయ భేరి సభను నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి హాజరైనారు సభాధ్యక్షులు ఏఐసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రం పేదలకు ఏమి చేసింది లేదని అసత్యపు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసింది ఆనాటి కాంగ్రెస్ పాలల్లో పేదలకు తగిన న్యాయం జరిగిందని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ ఎన్నికలలో సహనం కోల్పోవడం జరిగిందని నేను ఓడి పోతానని భయం చుట్టుకుందన్నారు. అదే విధంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అయిన డాక్టర్ కూచికుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పది సంవత్సరములు టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను గుంజుకుంటూ చెరువులను కుంటలను వదలకుండా నల్ల మట్టిని తీసుకోవడమే తప్ప ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం డాక్టర్ మంద జగన్నాథం డాక్టర్ మల్లు రవి అదేవిధంగా నాగర్కర్నూల్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కొండ మన్నెమ్మ కొండ నాగేష్ నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడెల రాము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుహాసిన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదల బతుకులలో వెలుగులు చూడాలి.

- వంశీకృష్ణ అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం : రేవంత్ రెడ్డి

నవ తెలంగాణ -అచ్చంపేట

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, పేదల బతుకులలో వెలుగులు చూడాలని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తే ఇది సాధ్యమవుతుందని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటే... చీకటి రాజ్యం అంటూ కేసీఆర్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు పక్కా ఇండ్ల గృహాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకం ద్వారా వందల మంది అర్హుల పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 ఉచితంగా ప్రతి ఇంటికి కరెంటు సౌకర్యం , గృహలక్ష్మి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, కాలేజీకి వెళ్తున్న యువతి, యువకులకుకు ఎలక్ట్రికల్ స్కూటీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. పాలమూరు జిల్లాలో వలసలు నివారించడంలో కేసీఆర్ నిర్లక్ష్యం వహించాడని , ప్రాజెక్టుల నిర్మాణంలో కూడా ఉమ్మడి పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్యాయం చేశాడని అన్నారు. ప్రజలందరూ కలిసి దొరల గడిని ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారు. అటవీ ప్రాంతంలో నివాసం నటించి ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి... కెసిఆర్ బై బై కెసిఆర్ నినాదాలు చేశారు. అచ్చంపేటలో వంశీకృష్ణ గెలుపు ఖాయమని సభా వేదికపై తెలిపారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జడ్పిటిసిలు ప్రతాప్ రెడ్డి , డాక్టర్ అనురాధ, బాలాజీ సింగ్,మంత్రియా నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం రెడ్డి, చారగొండ వెంకటేష్, రాజేందర్ అడ్వకేట్, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డికి మద్దతు

- భూ సంరక్షణ కమిటి జిల్లా కార్యదర్శి గోపాల్



మరికల్ : మండల కేంద్రం లో నారాయణపేట జిల్లా భూ సంరక్షణ కమిటి ఆధ్వర్యంలో మరికల్ కురువ గేరి ఆవరణ యందు మరికల్ 449 సర్వేనెంబర్ భూభా ధితులు మంగళవారం ఈ సందర్భంగా కుంభం శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరికల్ మండలంలోని భూబాధితులకు అందరికీ తప్పకుండా కొత్త పాస్ పుస్తకాలు ఇప్పించే బాధ్యత నాదని అన్నారు. పేదలకు ఇచ్చినటువంటి భూములు కాంగ్రెస్ హాయంలో పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని ఉన్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరికెల్ గ్రామం అభివృద్ధి చేస్తూ పేదలకు ఇచ్చినటువంటి భూములు వారికి పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని అన్నారు. భూ సంరక్షణ కమిటి జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ 70 కుటుంబాలు 30 రోజులు రిలే దీక్ష చేసిన పట్టించుకోని ఎమ్మెల్యే, భూమి సాగు చేస్తున్న రైతుల పై అక్రమ కేసులు బనాయించిన పేట ఎమ్మెల్యే దొరను భూ బాధితుల ఓట్ల ఆయుధం ద్వారా ఓడించి రైచూర్ కి పంపాలన్నారు. పేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి మద్దతుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, దామరగిద్ద మాజీ వైస్ ఎంపీపీ మహేశ్ కుమార్,449 భూ బాధితులు జి సుదర్శన్ ,బి మల్లేష్, రాములు , లక్ష్మయ్య, శీను, పి లక్ష్మమ్మ , నర్సింగమ్మ, భీమయ్య, రాజ మల్లేష్, పెద్ద ఎంకమ్మ వాళ్ళ లక్ష్మమ్మ, సాయప్ప, శ్రీరాములు, గౌడప్ప వాళ్ళవెంకటేష్ , లక్ష్మయ్య, రాజ మల్లేష్, ఆనంద్, మల్లేష్ బొంబాయి గోపాల్ ,పంది చెన్నప్ప, పంది నర్సింలు, 449 సర్వే నెంబరు గల భూబాధితులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్, మరికల్ మండల పార్టీ అధ్యక్షులు బెల గొంది వీరన్న, సీనియర్ మహిళ నాయకురాలు విన్నతమ్మ , జిల్లా నాయకులు కృష్ణయ్య, జె మల్లయ్య యువక మండలి ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి కే మహేష్, వార్డ్ నెంబర్ కే నాగరాజు, జి మల్లేష్, పట్టణ అధ్యక్షులు హరి ప్రసాద్, టైసన్ రఘు, జి గోవర్ధన్, రవికుమార్, మరికల్ భూపోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం లను ఓడించాలి

నవతెలంగాణ- అయిజ

బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం లను ఓడించాలని సిపిఐ (ఎం ఎల్) ప్రజా పంథా జిల్లా నాయకుడు జమ్మి చెడు కార్తీక్ పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షడు హరీష్ అన్నారు. వడేపల్లి మండల కేంద్రంలోని శాంతి నగర్ లో మంగళవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రాల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) అనుబంధం వడ్డేపల్లి మండలాల అధ్యక్షు కార్యదర్శులు జులకల్ మధు, పచ్చర్ల తిమ్మప్ప, రవి,పరుషరాముడు, ప్రకాశం, కృష్ణ, మధిలెట్టి, పెద్దయ్య,రాములమ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

ముమ్మరంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

వంగూరు : వంగూరు మండలంలోనీ చౌదర్పల్లి ,అన్నారం గ్రామాలలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ గౌరమ్మ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి జనాలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఈరోజు సంతోషంగా ఉన్నారంటే కల్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా కెసిఆర్ కిట్టు ఇంటింటికీ నల్ల 24 గంటల విద్యుత్తు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినందుకు కెసిఆర్ చెంతకు



చెందుతున్నారు అని అన్నారు. మరియు హ్యాట్రిక్ సాధించుటకు మీ అందరి కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లా గౌడు దామోదర్ మురళి మహేష్ టిఆర్ఎస్ శ్రేణులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

పాలమూరులో తొలి బ్యాలెట్ ఓటు నమోదు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మహబూ బ్ నగర్ జిల్లా కేంద్రం లో మంగళవారం ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తొలి బ్యాలెట్ ఓటు వేశారు. జిల్లా కేంద్రంలోని బాలు బాలికల జూనియర్ కళాశాలలో రెండో రోజు ఎన్నికల శిక్షణలో ఉన్న షేక్ పారు హస్సేన్ తన ఓటును వేశారు. జడ్చర్ల నియోజకవర్గం ఉదండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

దాతల కోసం ఎదురుచూపు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ పట్టణంలో 12వ వార్డుకు చెందిన కోళ్ల సాంబశివుడు గత కొంతకాలంగా లివర్, కిడ్నీ సమస్యతో బాధపడు తున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థి తుల్లో పెద్ద ఆసుపత్రులకు వెళ్లా మంటే ఆర్థిక స్తోమత లేక నిస్సహాయ స్థితిలో దాతల కోసం ఎదురు చూస్తున్నాడు. సాంబ శివుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. సాంబశివుడు భార్య రోజు వారి కూలి పని చేస్తే తప్ప ఇల్లు గడవని పరిస్థితి ఉంది. కాబట్టి దాతలు ఎవరైనా సహాయానికి ముందుకు వచ్చి ప్రాణాలు కాపాడగలరని భార్య పిల్లలు వేడుకుంటున్నారు.ఫోన్ నెంబర్ 9951219454 సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ గుటికి కీలక నేతలు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కారు దిగుతున్న ముఖ్య నాయకులు ఉప్పునుంతల మండలం దాసర్ల పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పొనగంటి శేఖర్, సర్పంచ్ స్వర్ణలత రాంచందర్, డిప్యూటీ సర్పంచ్ రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లోకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి, గంగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో డా.వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

బీఆర్ఎస్ తోనే సంక్షేమ ఫలాలు..

నవ తెలంగాణ- వెల్దండ

అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు.మాడుగుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ పోలేకిష్టమ్మ గాలయ్య ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సంక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం , జెడ్పిటిసి విజిత రెడ్డి, ఎంపీపీ విజయ జైపాల్ నాయక్, నిర్మల శ్రీశైలం గౌడ్ , మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, చంద్రమోహన్ రెడ్డి, జంగిలినిరంజన్ , క్యావారపు వెంకటయ్య, దేవేందర్, లింగం,రాము, ప్రసాద్, యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు మన జూపల్లి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను తరలించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాను. ఎల్లురు మరియు బొడబండ తాండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి జూపల్లి. ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సుధాకర్.కొల్లాపూర్ మండలం ఎల్లురు, బొడ బండ తాండ గ్రామాలలో పల్లె పల్లెకు మన జూపల్లి కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సుధాకర్ పాల్గొన్నారు. ఆనాడు సెంటు గుంట - కృష్ణా జలాలతో పంట - అదే జూపల్లి కలల పంటలి అనే నినాదంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా జలాలతో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన చరిత్ర నాది అని అన్నారు. గ్రామానికి విచ్చేసిన జూపల్లి కి గ్రామ మహిళలు మంగళ హారతి ఇచ్చి స్వచ్ఛందంగా స్వాగతించారు. కార్యక్రమంలో మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

బీఆర్ఎస్ గుడ్ బాయ్ చెప్పిన పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ తిరుపతి నాగరాజు తో పాటు ఉప సర్పంచ్ నరసింహ,100 మంది కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, బాలరాజు నరసింహనాయుడు, తిరుపతి కుర్మయ తదితరులు పాల్గొన్నారు.

బేటి బచావో బేటి పడావో అవగాహన

నవతెలంగాణ తాడూర్

జిల్లా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో తాడూరు మండలం లోని కేజీబీవీ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో అవగాహన కల్పించారు.విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో జెండర్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ సూర్య చైతన్య మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి సేవలను విద్యార్థులకు వివరించారు. ఐసిపి ఎస్ నుండి వేణుగోపాల్ చైల్డ్ ప్రొటెక్షన్ సర్వీసుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వనజ కేజీబీవీ ప్రత్యేక అధికారి విజయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శ..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామానికి చెందిన సామ గణేష్ గత కొన్ని రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాలు కోల్పోయాడు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గణేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ . 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనవెంట సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, బర్మం గణేష్, బండ బుచ్చిరెడ్డి, రాయి కంటి గిరి, లోడియ తిరుపతయ్య, సామ వీరయ్య, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

బిజినపల్లి మండలంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు మంగళవారం తిమ్మాజిపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దానం బాలరాజ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి నాయకులు ఉస్మాన్ దామోదర్ రెడ్డి రావుఫ్ బెన్నీ సహదేవ్ భస్కర్ రెడ్డి అశోక్‌రెడ్డి వివేక్ రెడ్డి నాగసాయిలు నిరంజన్ తదితరులు వెళ్లినవారిలో వున్నారు

వంగూరు : విజయభేరి మహాసభకు వంగూరు మండల 27 గ్రామపంచాయతీల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండితు రావు తెలిపారు.కావున ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్ పాండురంగారెడ్డి షేర్ ఖాన్ శివ గఫూర్ ఖయ్యూం జంగయ్య దశరథం వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

తెనుగోళ్ళు బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చాలి

నవతెలంగాణ- కొల్లాపూర్

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ హాల్ దగ్గర మంగళవారం తెనుగోళ్ళ సంప్రదాయ మత్స్యకారుల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలుగు సంప్రదాయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయ కులు జలకం మద్దిలేటి మాట్లాడుతూ బి సి డి నుండి బీసీ ఏకు మార్చడంలో ప్రభుత్వాలు సహకరించడం లేదు మనలో ఉన్న నాయకులు కూడా పార్టీలకు వంత పాడుతూ ఆ ఊసే ఎత్తడం లేదు ఆ దిశగా తీవ్రతరంగా ఉద్యమాలు చేయాల్సి ఉన్న రాజకీయాల ప్రలోభాలతో ఆ దిశగా చూడడం లేదు ఈ పోకడను ఇప్పటికైనా మాని కలిసికట్టుగా తీవ్ర ఉద్యమాలు చేసేందుకు సిద్ధం కావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉరి సుధాకర్ ఉపాధ్యక్షుడు పిట్టల సుధాకర్ మాజీ డైరెక్టర్ నక్క బిచ్చన్న డైరెక్టర్ జలకం అర్జున్ పెద్దూరి వెంకటస్వామి రాముడు అంజన్ కుమార్ పెబ్బేటి వెంకటయ్య పిట్టల శేఖర్ అంజి రమేష్ మహిళ మత్స్యకారులు పాల్గొన్నారు

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

పకడ్బందీగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

వనపర్తి : వనపర్తి జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లతో హోమ్ ఓటింగ్ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ హోమ్ ఓటింగ్, పోలింగ్ రోజున వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ, సువిధ యాప్, సివిజిల్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రధాన అధికారి వివరిస్తూ హోమ్ ఓటింగ్ కు సంబంధించి అభ్యర్థులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించి రోజువారీ నివేదికను నిర్ణీత ప్రోఫార్మా లో పంపించాలని సూచించారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల రోజున పట్టణ ప్రాంతంలో వందశాతం ఇన్సైడ్ వెబ్ కాస్టింగ్ చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయటి వైపున సైతం వెబ్ క్యాష్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన్ ఓటర్లకు సంబంధించి ఎపిక్ కార్డులు ముద్రించి వందశాతం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 437 మంది హోమ్ ఓటర్లను గుర్తించి మంగళవారం నుంచి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించి హోమ్ ఓటింగ్ పై పూర్తి సమాచారం ఇచ్చామన్నారు. పోలింగ్ రోజున ఇన్ సైడ్ వెబ్ క్యాస్టింగ్ వంద శాతం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును .. సద్వినియోగం చేసుకోవాలి

– స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి



వనపర్తి : జిల్లాలోని యువతీ, యువకులు ఓటు హక్కును తప్పనిసరిగా విని యో గించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి రామ మహే శ్వర్ రెడ్డి సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ బాలికల కళాశాల లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యువతి యువకులకు "నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వీప్ నోడల్ ఆఫీసర్ రామ మహేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి ందన్నారు. యువతీ, యువకులు మీ ఓటు హక్కును వినియో గించుకుంటూ ప్రతి కుటుంబం ప్రతి గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలని సూచించారు. సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. ఈ విధంగా గ్రామాల్లో ఓటింగ్ శాతం మెరుగ్గా ఉందని , కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీ ఎంలలో జాగ్రత్తగా వేయాలన్నారు. అలాగే రిటర్నింగ్, అధికా రులు చేసే పనిని కూడా వివరించారు. ఎక్కడైనా ఇబ్బందులు ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తెలిస్తే సి విజిల్, 1950 గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా బలమైనదని, మంచి నాయకుని ఎన్నుకుని అవకాశం మనకు కల్పిస్తుందని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేస్తున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత రాజకీయాల వైపు రావాలని, దాని ద్వారా దేశం అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణ, డి హెచ్ ఈ డబ్ల్యు ఉద్యోగ సిబ్బంది వాణి, సుమ, సలోమి, డి సి పి యు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరించాలి

– బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాల్సిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు బాధ్యత గా తీసుకుని ఈ వారం రోజులు శ్రమించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామం నుండి 35 మంది బిఎస్పి, కాంగ్రెస్ యువకులు, జిల్లా కేంద్రం లోని 20 వ వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య ఆధ్వర్యంలో 10 మంది నాయకులు, బుద్దారం మాజీ సర్పంచ్



వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ప్రస్తుత ఎంపీటీసీ విష్ణు, సర్పంచ్ నీలకంఠ ఆధ్వర్యంలో 20 మంది టీడీపీ నుంచి, చెన్న రాములు ఆధ్వర్యంలో అంజనగిరి, జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన బీ.ఎస్.పీ నాయకులు 60 మంది, జిల్లా కేంద్రంలోని హరిజన వాడలో టీడీపీ సీనియర్ నాయకుడు గంధం బాలపీరు తో పాటు 100 మంది నాయకులు వేరు వేరుగా మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు పాతపల్లి గ్రామం నుంచి భారీ మెజారిటీని అందించి గ్రామ అభివృద్ధి లో భాగస్వాములు అవుతామని పాతపల్లి గ్రామ యువకులు మంత్రి నిరం జన్ రెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే తమ వెంట కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. పట్టణంలో భారీ మెజారిటీని అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాగం తిరుపతి రెడ్డి, భూపేష్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, సీనియర్ నాయకులు రాములు యాదవ్, రాజవర్ధన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు అరెస్ట్

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని కాలూరు, వెంకటం పల్లి, చెల్లెపాడు ,అయ్యవా రిపల్లి ,చిన్నమారు ,వెల్టూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వస్తున్న సందర్భంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి కి గ్రామాల రైతులు పంటలు ఎండిపోతున్నాయని, ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రచార కార్యక్రమంలో అడ్డు తగులుతారని ముంద స్తుతో ఆ గ్రామాల్లో ఉన్న రైతులను, నిరసన కారులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు కొంతసేపు పోలీ సులకు రైతులకు, నిరసనకారులకు వాగ్వాదం చోటుచేసుకుంది.

ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు గోపాల్ దీన్నే, కల్వరాల, గోవర్ధనగిరి, సంగి నేనిపల్లి, తుంకుంట, బొల్లారం, కొర్లకుంట పలు గ్రామాలలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపాల్దిన్నె సర్పంచ్ విజయ్ కుమార్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల నాయకులు ఎండీ సర్దార్, ఎద్దుల సురేందర్ రెడ్డి, మాజీ పానగల్ సింగల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసే వారికి మళ్లీ మరొకసారి కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో, బీఆర్ఎస్ నాయకులు, ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటిరెడ్డి, కోదండం, దామో దర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి, మౌలాలి, లక్ష్మయ్య, బిచ్చన్న, శేఖర్, ఏటూరి కురుమయ్య, నారాయణ గోపాల్ దిన్నె ఉప సర్పంచ్ కురుమయ్య, విద్య కమిటీ చైర్మన్ కురుమయ్య, నాగిరెడ్డి, పోగుల ఎల్ల స్వామి, రాముడు గోవింద గౌడ్ చింతలయ్య పాల్గొన్నారు



ఆత్మకూరు : ఆత్మకూరు అమరచింత మున్సిపాలిటీ పట్టణ కేంద్రాలలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అమరచింతలో.. పట్టణంలోని వివిధ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఆయా కార్యక్రమాల్లో ఐదో వార్డు నందు మండల అధ్యక్షుడు యాదవ్ వార్డు కౌన్సిలర్ ప్రసన్న ఏడో వార్డు నందు శేఖర్ 8వ వార్డు నందు వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆరో వార్డు నందు మాది వాడి నెంబర్ గడ్డమీద శ్రీనివాసులు 9వ వార్డు నందు రామకృష్ణ, నాయకులు జానకి రాములు, హసన్ ,రియాజ్ అలీ ,పాషా, టాంక్ ఆంజనేయులు, 8వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ మంగమ్మా నాగభూషణం గౌడ్ ,ఐదో వార్డ్ నందు రాజేందర్ సింగ్,ఏస్.ఏ,రాజు, రాములు, నాలుగో వార్డ్ నందు నర్సిములు గౌడ్ ,నాయకులు ఏపీ రాజేందర్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mudavath Nirajan S/o Basha,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.316 in sy.no.115 total extent 150 sq.yards,situated within the limits of Naganool Village,Nagarkurnool Mandal & Dist.,**bounded by:**
East: plot no.322
West: 20 ft Road
North: plot no.315
South:plot no.317

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Meghavath Balakrishna S/o Meghavath Chokla,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయ గలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.1-1/26,admeasuring 154 sq.yards RCC roof plinth aera 648 sq.fts.,situated within the limits of Chechupalugu thana,Chechupalugu gram panchayath.Achampet Mandal,Nagarkurnool Dist.,**bounded by:**
East: Road
West: Road
North: Road
South: House of Meghavath Hathiram

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mothe Raju S/o M.Jangaiah,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.3/Ye,total extent 160 sq.yards in sy.no.428/AA2 Lr.Roc. No.106/2021/DTCPO Dt 14-11-2021 situated within the limits of Bijinepally Village & Mandal,Nagarkurnool Dist.,**bounded by:**
East: plot no.6/B
West: 33 ft Road
North: plot no.3/B
South:33 ft Road

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Moguthala Balraju S/o M.Ramulu,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.47 in sy.no.26 total extent 121 sq.yards,situated within the limits of Thangapur Village of Achampet Mandal,Nagarkurnool Dist.,**bounded by:**
East: 15 ft Road
West: plot no.46
North: plot no.48
South:22 ft Road

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Vijay Kumar S/o K.Niranjan,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నం దు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.11,admeasuring 110 sq.yards in sy.no.363A/2 situated within the limits of Achampet Village, & Mandal,Nagarkurnool Dist.,**bounded by:**
East: land of others
West: road leading from Achampet to Valapatla
North: Road
South:plot no 10

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Revali Joseph S/o R.Kistappa,వారికి ఇచ్చు LOAN వ్యవ హారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 22-11-2023 నుండి 28-11-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయ గలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House open place adjacent to the H.no.6-5,total extent 510 sq-yards,situated within the limits of Sripuram Village of Nagarkurnool Mandal & Dist.,**bounded by:**
East: Bandalaiah Road
West: House of Mogulal
North: Bandalaiah Road
South: House of Uppari Venkataiah

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

ఈవీఎంల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ. ఉదయ్‌కుమార్

కందనూలు : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన 259 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్లో నిర్వహిస్తున్న ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాలెట్ యూనిట్ పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికిపూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత రాండమైజేషన్ ద్వారా కేటా యించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్ల, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశిం చారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆరోవ్‌ను అడిగి తెలుసు కున్నారు. నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, సహాయ రిటర్నింగ్‌అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ..

మౌలిక వసతులు కల్పించాలి

జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రలలో మౌలిక వసతులు, ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 103,106 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లు



పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం, పోలింగ్ కేంద్రాలలోని వసతి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్ల తప్పనిసరిగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది ముందు రోజు ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ స్లిప్పులను 100శాతం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంబడి ఆర్ ఐ ఆభేద్ ఆలి, కలెక్టర్ పీఎస్ ఖాజా మైనుద్దీన్, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.



హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

• ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : పోమోటింగ్ ప్రక్రియను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం వనపర్తి ఐ డీ ఓ సిలోని ప్రజావాణి హాల్లో హోమ్ ఓటింగ్ పోలింగ్ సిబ్బందికి , మైక్రో అబ్జర్వర్లకు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు తో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలో పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు ఆదేశించారు. హోమ్ ఓటర్ల జాబితాను, ఎలక్షన్ మెటీరియల్ ను సరిచూసుకొని వెళ్లాలని అధికారులకు సూచించారు. ఓటింగ్ నిబంధనలను వివరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎనిమిది రూట్లలో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం రూట్లవారీగా ఎన్నికల సిబ్బంది వారి వాహనాలలో హోమ్ ఓటింగ్ కొరకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, నోడల్ అధికారులు వెంకటరమణ, సురేష్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలకుముందు, ఎన్నికల రోజు,ఎన్నికల తర్వాత తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని, ఓటర్లకు నగదు, మద్యం తదితర విలువైన వస్తువులను సరఫరా చేసే వారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్ణాటక, నారాయణపేట జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టువద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించే వారినీ ముందస్తు గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ రాజకీయ పార్టీలు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు ప్రచారం చేయు సమయంలో ఒకే ఊరిలో వేర్వేరు పార్టీలు ఒకే సమయంలో ప్రచారానికి అనుమతించారాధని, ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలక్షన్స్ కి తగిన బందోబస్తు ఇతర రాష్ట్రాల నుండి రావడం జరుగుతుంది వారికి కావాల్సిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే.సత్యనా రాయణ, వెంకటేశ్వర రావు, సిఐలు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, రామ్ లాల్, జనార్ధన్, రాజేందర్, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్ఐ శ్రినయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు ..

కోస్గి : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోస్గిలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేట్ ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 200 మంది పోలీసుతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించారు. పోలీసు బందోబస్తును 08 సెక్టార్లుగా విభజించామన్నారు. పంచాక్షరి ఫంక్షన్ హాల్లో పోలీస్ అధికారులకు సిబ్బందికి భద్రతారమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే సత్యనారాయణ, వెంకటేశ్వర రావు, సీఐలు, ఎస్ఐలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : పీఓ, ఎపిఓ లకు గతంలో ఎన్నికల విధులను నిర్వర్తించిన అనుభవం ఉన్నప్పటికి, నవంబర్ 30 న జరగనున్న పోలింగ్ కేంద్రంలో నిర్వర్తించే విదుల లో అప్రమత్తంగా ఉండాలని, ప్రతిఒక్కరూ ఈవీఎంల శిక్షణ లో అవగాహన పెంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం ఎర్రవల్లి చౌరస్తాలోని ఏకశిలా పాఠశాల, గద్వాలలోని ఎం ఏ ఎల్ డీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంలపై అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి టెండర్ ఓటు, పోల్ ఓట్ పై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చె ఓటరుకు ఎపిక్ కార్డు లేకపోయిన ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఎదైన ఒకదానిని చిరునామాతో సంబంధం లేకుండా అనుమతించి ఓటును సద్వినియోగించుకునేలా చూడాలన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని 290 పోలింగ్ స్టేషనన్లు ఉన్నాయని తెలిపారు. ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ రోజు నిబంధనలను పాటించి విజయ వంతం చేసినప్పుడే ఆ విధులకు సార్థకత లభిస్తు ందని పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గంలో 303 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని,20 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని తెలిపారు. ఈ నెల 26న ఈవీఎంలపై మళ్లీ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆ రోజే పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని ,29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉదయం ఏడు గంటలకు అందరూ ఉద్యోగులు రిపోర్ట్ చేయాల న్నారు. సెక్టార్ వారీగా కౌంటర్ ఏర్పాటు చేస్తారని ఎన్నికల సామాగ్రిని తీసుకున్నాక ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. కంట్రోల్ యూనిట్లను అక్కడే సరి చూసుకోవాలన్నారు. వీవీ ప్యాట్లు ఆన్ చేయరాదని



తెలిపారు. లంచ్ తర్వాత ఈవీఎం సామగ్రీతో నేరుగా పోలింగ్ స్టేషనులకు వెళ్లాల న్నారు. 100 మీటర్ల వరకు ఎలాంటి క్యాంపైన్లు లేకుండా చూసుకోవాలన్నారు. ముందు రోజే ప్రిపరేషన్ చేసుకొని ,పోలింగ్ రోజు ఉదయం ఐదున్నర గంటలకు మాక్ పోల్ ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలన్నారు. సెల్ ఫోన్లు తీసుకురావద్దని తెలిపారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ ఉంటుందని, అబ్జర్వర్లు పరిశీలిస్తారని తెలిపారు. వీవీప్యాట్ లలో ఏడు స్లిప్పులు వస్తాయని చెక్ చేశాక క్లియర్ చేసి స్లిప్పులను ఎన్వెలప్ పింక్ పేపర్‌తో సీల్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లో ఓట్లు క్లియర్ చేయాలన్నారు. 17 ఏ రిజిస్టర్ రా యాలని, పోలింగ్ రోజున ఎవైన సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారి దృష్టికి తీసుకు వేళ్లాలని తెలిపారు. టెండర్ ఓట్లు పోలింగ్ ఆఫీసర్ గుర్తించి బీ.ఎల్.ఓ వాళ్ల ద్వారా వివరాలు తెలుసుకొని టెండర్ ఓట్లు వేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజు సాయంత్రం 4:45 నిమిషాలకు పోలింగ్ ఆఫీసర్ బయటకు వచ్చి టైం అనౌన్స్ చేయాలన్నారు. ఇంకా ఓటు వేసేవారు ఉంటే క్యూ లైన్ వెనుక నుంచి సంతకంతో టోకెన్ ఇవ్వాలని తెలిపారు. ఓట్లు క్లియర్ అయ్యాక మొత్తం ఎన్ని ఓట్లు ఉన్నాయని తెలుసుకోవాలన్నారు. సాయంత్రం ఐదు తర్వాత క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. ప్రతి పోలింగ్ ఏజెంట్ కు 17 సి ఫామ్ ఇవ్వాల్సి ఉంటుందని, ఎన్నికలు విజయవంతం చేసేలా అందరూ పోలింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, ఎస్ డి సి సుబ్రహ్మాణ్యం, డీ ఆర్ డీ ఓ నాగేంద్రం, తాసిల్దార్ వెంకటేశ్వర్లు , వేణు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ టూరిస్టులను తరిమికొడదాం

• ఎస్ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల వార్డ్ నెంబర్ 9, తదితర వార్డులలో మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి, కుమార్తె నందికా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టారని అన్నారు. ఎస్ ఆర్ రెడ్డి జిల్లా కేంద్రంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులలో గడపగడపకు తిరుగుతూ బ్యాలెట్ నెంబర్ 4 పై కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎస్ ఆర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, ఏఎంసీ చైర్ పర్సన్ వార్డు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ ఆర్ రెడ్డి దామర గిద్దమండల లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్కు ఓటు వేస్తే కన్నీళ్లే మిగులుతాయని అన్నారు. దామరగిద్ద మండలంలో ప్రతి గ్రామంలో ఎన్నో సంక్షేమ పనులు చేపట్టానని తెలిపారు. యానగుంది నుంచి నారాయణపేట రోడ్డు దామరగిద్ద మండల కేంద్రం మీదుగా రోడ్డు వెడల్పు పనులను నిర్వహించామని అన్నారు. అభివృద్ధి పనులకు ఆకర్షితులై దామరగిద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, పేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండలంలోని బొమ్మన్‌పాడు గ్రామానికి చెందిన 40 మంది కార్యకర్తలు, పేట మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బీజేపీ మాజీ జెడ్పీటీసీ అరుణ, మాజీ ఎంపీటీసీ అశోక్‌లతో పాటు అనుచరులు నారాయణపేట ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు : మండలంలోని కొత్తపల్లి , చాగదోణ, చిన్నోనిపల్లి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు, సర్పంచులు , ఎమ్మెల్యే కి పుష్ప గుచ్ఛం అందించి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల30న జరగబోయే అసెంబ్లీ ఎన్ని కలలో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియో గదారుల ఫోరం చైర్మన్ గట్టు



తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, దేవేందర్ గౌడ్ , బీఆర్ఎస్ నాయకులు ఉప్పరి శ్రీనివాసులు, రామాం జనేయులు , గద్వాల తిమ్మప్ప, అంగడి బసవరాజ్ బజారి, ఆలీ, రాము, ముని చంద్ర గౌడ్, అమరేష్, రామకృష్ణ నాయుడు, కుర్వ నరసింహులు , జయరాం గౌడ్, కుర్వా బీమేశ్, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు, పాల్గొన్నారు.